# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

Digital Edition


# తొందరపడొద్దు..

## నిరంతరం రేషన్ కార్డుల ప్రక్రియ

ప్రజా గొంతుక డెస్క్ కొత్త రేషన్ కార్డులకు అప్లికేషన్లు స్వీకరిస్తుండటంతో మీసేవ కేంద్రాలకు ప్రజలు పోటెత్తుతున్నారు. సోమవారం నుంచి బుధవారం వరకు 2.6 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.స్పందించిన పౌరసరఫరాల శాఖ మీసేవల్లో రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించింది. అప్లికేషన్ కోసం తొందరపడొద్దని సూచించింది.రేషన్ కార్డు దరఖాస్తులపై పౌరసరఫరాల శాఖ కీలక సూచనలు చేసింది. దరఖాస్తు రసీదును ఎక్కడా ఇవ్వాల్సిన అవసరం లేదని, వారి వద్దే భద్రపరుచుకోవాలని చెప్పింది. అప్లికేషన్ల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని, నిర్దిష్ట గడువు ఏమి లేదని పేర్కొంది.



# మనిషికి సోకిన బర్డ్ ఫ్లూ వైరస్

ప్రజా గొంతుక డెస్క్ మనిషికి బర్డ్ ఫ్లూ వ్యాధి సోకినట్లుగా తొలి కేసు నమోదైంది. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలోని ఓ కోళ్లఫారమ్ దగ్గర ఉంటున్న వ్యక్తిలో బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. పాజిటివ్ రావడంతో అతడికి చికిత్స అందిస్తున్నారు. సమీపంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు.ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి ప్రాంతం ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలోని ఓ కోళ్లఫారమ్ దగ్గర ఉంటున్న వ్యక్తిలో బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. పాజిటివ్ రావడంతో అతడికి చికిత్స అందిస్తున్నారు. సమీపంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు.. అయితే తొలి కేసు బయటపడటంతో జిల్లా అధికారులు అప్రమత్తం అయ్యారు. అతనితో పాటు కుటుంబ సభ్యులు, చుట్టు పక్కల వాళ్ల వివరాలు సేకరిస్తున్నారు. స్థానిక చికెన్ వ్యాపారుల వివరాలు సేకరిస్తున్నారు.



# వంశీ అరెస్టులో బిగ్ ట్విస్ట్..

ప్రజా గొంతుక డెస్క్ వల్లభనేని వంశీ అరెస్ట్ లో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. గన్నవరం టీడీపీ ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా చేస్తున్న సత్యవర్ధన్‌ను బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పిం చారని వంశీపై ఫిర్యాదు నమోదైంది.దీంతో కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కింద వంశీని అరెస్టు చేశారు. వంశీ పైన ఒక మహిళ వేధింపులు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు అరెస్ట్ అయిన వంశీ ఇక ఉక్కిరి బిక్కిరి అయ్యే పరిస్థితి కనిపిస్తోంది.




# భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే..

ప్రజా గొంతుక డెస్క్ రాబోయే భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.గచ్చిబౌలిలో కొత్త మైక్రోసాఫ్ట్ క్యాంపస్ నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలో 1.1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త మైక్రోసాఫ్ట్ క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నందుకు ఆ కంపెనీ ప్రతినిధులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దేని అన్నారు.



# ప్రతి ఇంటికీ ఇంటర్నెట్..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలోని 93 లక్షల గృహాలను డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి తీసుకొస్తున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు.టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించామన్నారు. సచివాలయంలో తనను కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందానికి ఈ వివరాలు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద నాలుగు గ్రామాలను ఈ బృందం సందర్శించి అనుభవాలను తనతో పంచుకుందని మంత్రి తెలిపారు.




# టీడీపీని కాపీ కొట్టిన బీఆర్ఎస్..

ప్రజా గొంతుక డెస్క్ తాజాగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. అధికారం వచ్చాక అందరి సంగతి తేలుస్తాం. పింక్ బుక్ ఓపెన్ చేశామంటూ ప్రకటించారు. టీడీపీ ఓటమి ఖాయమంటూ ఎన్నికల ముందు వరకు బీఆర్ఎస్ ముఖ్య నేతల నోట వినిపించిన మాట వాస్తవమే. అటువంటి పరిస్థితుల్లో టీడీపీ రెడ్ బుక్ ను కాపీ కొట్టి పింక్ బుక్ అంటూ కవిత కామెంట్స్ చేశారని నెటిజన్స్ అంటున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓ వైపు అభివృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమ పథకాలను సాగిస్తోంది. ఇటీవల దావోస్ పర్యటన వెళ్ళిన సీఎం రేవంత్ రెడ్డి, లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకువచ్చారు. ఇలా కాంగ్రెస్ పాలన సాగుతుండగా, బీఆర్ఎస్ సోషల్ మీడియా మాత్రం ఓ రేంజ్ లో విమర్శల పర్వాన్ని సాగిస్తోందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. సాక్షాత్తు మంత్రి సీతక్కను ఉద్దేశించి బీఆర్ఎస్ సోషల్ మీడియా చేసిన ట్రోలింగ్ కి తెలంగాణ సమాజం పూర్తిగా వ్యతిరేకించింది. సీఎం రేవంత్ రెడ్డి కూడ అసెంబ్లీలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. పలుమార్లు బీఆర్ఎస్ సోషల్ మీడియా హద్దులు దాటి ప్రవర్తించగా, చట్టం తనపని తాను చేసుకుపోయింది.



# పార్లమెంటులో కొత్త ఐటీ బిల్లు

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్సభలో కొత్త ఆదాయపు పన్ను (బిల్లు-2025 ను ప్రవేశపెట్టారు.ఇన్కమ్ ట్యాక్స్ బిల్లు 2025ను ప్రవేశపెట్టినప్పటికీ పార్లమెంటులో ఇది ఆమోదం పొందడానికి సమయం పడుతుంది. ఈ ఐటీ బిల్లుపై సమీక్ష చేసేందుకు కమిటీకి పంపించనున్నారు. దీనిపై పరిశీలన అనంతరం.. కమిటి తన సిఫార్సులను తెలియజేస్తుంది. ఆ తర్వాత ఇన్కమ్ ట్యాక్స్ బిల్లు 2025 కేంద్ర కేబినెట్ ద్వారా ప్రభుత్వానికి పంపించపడుతుంది. ఆ తర్వాత కేబినెట్ సిఫార్సులను పరిశీలిస్తుంది. అనంతరం ఐటీ బిల్లు మళ్లీ పార్లమెంటుకు వెళ్తుంది. పార్లమెంటులో ఇది ఆమోదం పొందాక.. దాన్ని ఎప్పుడు అమలు చేయాలో కేంద్రం నిర్ణయిస్తుంది.ఈ కొత్త ఐటీ బిల్లు-2025 అనేది భారత పన్ను చట్టాలను ఏకీకృతం చేస్తుంది. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న ఆదాయపు పన్ను చట్టంలో ఉన్న లోపాలను ఇది తొలగిస్తుంది అలాగే న్యాయపరమైన చిక్కులను తగ్గిస్తుంది. అంతేకాదు ఈ కొత్త ఐటీ బిల్లు.. పన్ను చెల్లింపుదారుల కోసం మరింత పారదర్శకంగా, అనుకూలంగా ఉండేలా పన్ను చట్టాలను సులభతరం చేస్తుంది.



# ఎమ్మెల్యే ను కలిసిన చింతల్-కుత్బుల్లాపూర్

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యులు.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతనంగా ఏర్పడిన చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ గౌడ్ ను వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, సంఘంలోని ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉంటూ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి



పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు ఇడుకుళ్ల కృష్ణమూర్తి గుప్తా , గౌరవ అధ్యక్షులు గోపారపు మురళీ గుప్తా , అధ్యక్షులు జూలూరి విజయ గుప్తా, ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభురాజ్ గుప్తా , కోశాధికారి కృష్ణ కుమార్ గుప్తా , వైస్ ప్రెసిడెంట్ జూలూరి వీరేందర్ గుప్తా , ఆర్గనైజింగ్ సెక్రటరీ ముడికి సిద్ది రాములు గుప్తా , సంయుక్త కార్యదర్శులు యెర్రం రమేష్ గుప్తా, యెర్రం రాజయ్య గుప్తా , సత్యప్రసాద్ గుప్తా, భద్రయ్య గుప్తా,శ్యామల రాజు గుప్తా, శ్రీరాం రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. రాష్ట్ర సరిహద్దులు అప్రమత్తం

నాగార్జునసాగర్ సరిహద్దుల్లో పశుసంవర్ధక శాఖ తనిఖీలు బర్డ్ ఫ్లూ బార్డర్ సరిహద్దుల్లో రెండవ రోజు ప్రత్యేక తనిఖీలు- భారీగా పడిపోయిన చికెన్ విక్రయాలు(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:13

ఏపీలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కావడంతో సరిహద్దు లో.ప్రభుత్వ ఆదేశాలతో ఏపీని ఆనుకొని ఉన్న నాగార్జునసాగర్ సరిహద్దు లో అధికారులు అప్రమత్తమయ్యారు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. అక్కడ పశు సంవర్ధక శాఖ పోలీస్ శాఖ ఫారెస్ట్ శాఖ సిబ్బందిని నియమించారు. వాహనాలను తనిఖీ చేసిన అనంతరం రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారు. ప్రత్యేకించి కోళ్లు, కోడి గుడ్లు, కోళ్ల దాణా ఏపీ నుంచి మన రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. కోళ్లు,గుడ్లు, దాణాతో ఏవైనా వాహనాలు వస్తే వాటిని తిప్పి పంపిస్తున్నారు.తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు నాగార్జునసాగర్ లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిఘా పెంచారు. తెలంగాణలోకి వస్తున్న కోళ్ల వాహనాలను అడ్డుకుని వెనక్కి పంపుతున్నారు. అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం.. తెలుగు రాష్ట్రాల సరిహద్దులను కట్టుదిట్టం చేసింది. ఆంధ్రా నుంచి కోళ్లు తెలంగాణలోకి అనుమతించొద్దని ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా 24 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. అందులోభాగంగా నాగార్జునసాగర్ తనిఖీ కేంద్రం వద్ద పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆంధ్రా,నుంచి తెలంగాణలోకి రవాణా చేస్తున్న కోళ్ల వాహనాలను అడ్డుకుని తిరిగి వెనక్కు పంపిస్తున్నారు. వైరస్ పూర్తిగా నశించిన అనంతరం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చేవరకూ ఆంక్షలు అమల్లో ఉంటాయని, అప్పటి వరకూ బ్రాయిలర్, లేయర్ కోళ్ల వాహనాలు సహా చిక్స్ వాహనాలు కూడా రాష్ట్రంలోకి అనుమతించమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బిసన్న. పశు సంవర్ధక శాఖ నుండి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కేశవ ఆజ్మీర, అటవీశాఖ అధికారులు రమేష్, రవీందర్, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు




# అధ్వానంగా అంగన్వాడీల నిర్వహణ

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు అంగన్వాడి సూపర్వైజర్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల మండలంలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అధ్వానంగా తయారైందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం అందించడంతోపాటు ఆటపాటలతో బోధన చేయవలసి ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ఆట వస్తువులు మూలనపడేసి కేంద్రాల నిర్వహణ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి క్షేత్రస్థాయి సిబ్బంది అంగన్వాడీలను పర్యవేక్షించకపోవడంతో అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించక ఇష్టానుసారంగా కేంద్రాలను తీస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ప్రభుత్వాలు లక్షల రూపాయలు వెచ్చించి పోషకాహారాన్ని అందిస్తున్న అధికారుల నిర్లక్ష్యంతో బాలింతలకు గర్భిణులకు పిల్లలకు అందని ద్రాక్ష అవుతుందని వాదనలు ఉన్నాయి అంగన్వాడీ సూపర్వైజర్ పర్యవేక్షణ లేక కొన్ని కేంద్రాల్లో ఆయాలే పిల్లలకు సరుకులు అందిస్తున్నారని కార్యకర్తలు సమయానికి రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు కొన్ని కేంద్రాల్లో పోషకాహారాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి అన్ని కేంద్రాల్లో మెన్ పాటించి పౌష్టికాహారం అందించవలసి ఉన్నా ఇష్టానుసారంగా పోషకాహారం అందిస్తున్నారు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కేంద్రాల్లో నాణ్యతలేని పప్పులు చిన్న గుడ్లు ను అందిస్తున్నారని బాలింతలు గర్భిణులు ఆరోపిస్తున్నారు కార్యకర్తలు సమయపాలన కొన్ని కేంద్రాలు 10 గంటల తర్వాత కూడా తెరవడం లేదు తాళాలు వేసి ఉండడంతో అంగన్వాడీ సూపర్వైజర్ పర్యవేక్షణ ఎలా ఉందో పై అధికారులు విచారణ చేయవలసి ఉంది జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి పోషకారాన్ని అందించాలని సూపర్వైజర్లు ప్రతిరోజు కేంద్రాలను తనిఖీ చేసి పౌష్టికాహారం అందుతుందా లేదా చూడాలని ఆదేశాలు జారీ చేసిన ఎలిగేడు మండలంలో ఎక్కడ సూపర్వైజర్ పర్యవేక్షణ అమ్ములు కావడంలేదని వాదనలు అనిపిస్తున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణ చేసి గర్భిణీ బాలింతలకు పిల్లలకు పోషకహారం అందిలా చూడాలని మండల ప్రజలు కోరుచున్నారు




# తునికాకు సేకరణ కు ప్రభుత్వం టెండర్లలను వెంటనే పిలవలి

తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలి

ప్రజా గొంతుక ఫిబ్రవరి 13 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలంలో తునికాకు ట్రైనింగ్ పనులు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు,తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ఆఫీస్ స్టాఫ్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు సేకరణ గిరిజనులకు,గిరిజనేతరులకు రెండో పంటగా ఉంటుందని నేటికీ ప్రూనింగ్ పనులు ప్రారంభించకపోవడంతో గిరిజనులు,గిరిజనేతర ప్రజలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.ప్రభుత్వం తునికి ఆకు సేకరణకు టెండర్లు పిలిచి సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.గిరిజనులకు గిరిజనేతరులకు తునికాకు సేకరణ వల్ల ఒకొక్క కుటుంబానికి 20 నుంచి 50 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.ఫిబ్రవరి నెల చివరి వారంలో తునికాకు కొమ్ముకొట్టుడు పనులు ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉండగా ప్రభుత్వం నేటికీ కోమ్ము కోట్టుట పనులు ప్రారంభించపోవడంతో ప్రాంతంలో ఉన్న గిరిజనులు,గిరజనేతర ప్రజలకు తనికాకు సేకరణ ఉపాధిని కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు.ప్రభుత్వం వెంటనే తునికాకు కొమ్ము కోట్టుట పనులు ప్రారంభించాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కట్ట రేటు పెంచాలని,పెండింగ్ లో వున్న బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పొడియం వెంకటేశ్వర్లు,గడ్డం వెంకటేశ్వర్లు,శనగాని వినోద్,తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలని గడప గడప చేర్చే భాద్యత యువజన కాంగ్రెస్ నాయకులది

- యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు సాయి సుందర్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కొయ్యలగూడెం గ్రామంలో యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు సాయి సుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కొయ్యలగూడెం, ఎల్లంబావి గ్రామంలో యువజన కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడప గడప చేర్చి ప్రజలకి తెలియచేసే పూర్తి బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులది అని తెలియచేసారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గౌస్ ఖాన్ ,మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలె మురళి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు భాను సీనియర్ నాయకులు వనం రాఘవేంద్ర ,యువజన కాంగ్రెస్ నాయకులు ఎర్రగుంట బాబు,పన్నాల మధు, లడ్డు,సాయి ,నవీన్,అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.15 వేల కోట్లు

ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

హైదరాబాద్ ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం రూ.15 వేల కోట్లతో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోందని ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నూతన భవనాన్ని సిఎం రేవంత్ రెడ్డితో కలసి ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. మెట్రో రైలు విస్తరణ, రీజనల్ రింగురోడ్డు, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, విద్యుత్తు వాహనాల ఉత్పత్తి కేంద్రంగా, క్వాంటమ్ ఇంజనీరింగ్, బయో ఇన్ఫర్మేటిక్స్ రంగాలతో పాటు మూసీ పునరుజ్జీవన పథకం ద్వారా ఈ నగరం సుస్థిరాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తోందని శ్రీధర్ బాబు చెప్పారు. మైక్రోసాఫ్ట్ సంస్థతో హైదరాబాద్ అనుబంధం మూడు దశాబ్దాల నాటిదని, తాజాగా 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన భవనం నిర్మించడం ద్వారా తన అంకితభావాన్ని చాటుకుందని ఆయన ప్రశంసించారు. రూ.15 వేల కోట్ల పెట్టుబడితో భారీ ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ఆయన తెలిపారు. దేశంలోనే హైదరాబాద్ ను అతిపెద్ద డేటా సెంటర్ల హబ్ గా మారుస్తోందని కొనియాడారు. 'ఏఐ సిటీలో తమ కృత్రిమ మేధ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించడం మా ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనం. సాంకేతిక దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్ సిఇఓ సత్య నాదెళ్ల,అడోబ్ సిఇఓ శంతను నారాయణ్ లను ప్రపంచ టెక్నాలజీకి అందించిన ఘనత ఈ నగరానిది. నూతన ఆవిష్కరణలకు మూలస్థంబంగా స్థానం సంపాదించుకుంది. ప్రపంచంలోని ప్రతి మూలన జరుగే సాంకేతిక విప్లవానికి ఈ నగరం ఏదో రకంగా భాగస్వామిగా ఉంటోంది. ఇక్కడితో మేం సంతృప్తి చెందడం లేదు. ఇది ఒక ఆరంబం మాత్రమే కాదు. సుదీర్ఘ ప్రస్థానానికి రహదారులు వేస్తున్నాం. 52 ప్రపంచస్థాయి పరిశోధన కేంద్రాలు, 30కి మించిన విశ్వవిద్యాలయాలు, 6 సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సులు, 60 లక్షల మంది ఉత్సాహం ఉరకలెత్తే శ్రామికశక్తితో హైదరాబాద్, తెంలంగాణా వెలుగులీనుతోంది. 90 లక్షల ఇళ్లను డిజిటల్ కనెక్టివిటిలోకి తీసుకొస్తున్నాస్తున్నాం' అని శ్రీధర్ బాబు వెల్లడించారు.



# షేక్ మహబూబ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి13,కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన జనం సాక్షి విలేకర్ షేక్ ఖాజా మొహిద్దిన్ గారి తండ్రి షేక్ మహబూబ్ గారు మరణించిన విషయం తెలుసుకొని నేడు గుమ్మడవెల్లి గ్రామంలోని వారి స్వగృహంలో షేక్ మహబూబ్ గారి భౌతిక కాయాన్ని నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, %రూజూ% చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సైదులు,నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మైనార్టీ నాయకులు ,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఆంగ్ల దినోత్సవం

ప్రధానోపాధ్యాయులు బాలస్వామి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఆంగ్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనోల్ నందు గురువారం ప్రముఖ స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి ఆమె జన్మదినోత్సవాన్ని, ఆంగ్ల దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్ల పదాలపై పరీక్ష నిర్వహించి విద్యార్థులకు తరగతుల వారీగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు రాములు,శ్రీనివాస్ గౌడ్,బలరాం,నాను,కె.తుకారాం నాయక్,సూర్యనారాయణ,రవి, విద్యార్థిని,విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభిరామ్ యాదవ్ జన్మదినం సందర్భంగా మాతృమూర్తులకి పండ్లపంపిణి అమీర్అలీ ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:13





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం మధారిగూడేం గ్రామానికి చెందిన ఆవుల పురుషోత్తం సుమతి యొక్క కుమారుడు అభిరామ్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆవంతీపురం వృద్ధాశ్రమంలో మాతృమూర్తులకి పండ్లపంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గోన్నా అమీర్అలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్అలీ మాట్లాడుతూ సమాజంలో మనవంతుగా మంచి చేయ్యాలనే సంకల్పం తో చిరుప్రాయం నుండే పిల్లలకూ దయాగుణం దానగుణం ఉండేలా తల్లి తండ్రి ప్రోత్సహిస్తూ తమ ఇంట్లో జరిగే వివాహ వార్షికోత్సవ వేడుకలు పుట్టిన రోజు వేడుకలు వృద్దాశ్రమంలో మాతృమూర్తుల తో జరుపుకోవడం అభినందనీయం అన్నారు ఆవంతీపురం వృద్దాశ్రమం నిర్వాహకులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ చిరంజీవి అభిరామ్ యాదవ్ జన్మదినం సందర్భంగా మా ఆశ్రమం లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు వారికి మా అందరి దీవెనలు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి జీవితం లో మంచి విద్యా సంస్కారం తో దయాగుణం కలిగి అమ్మ నాన్న లకి మంచి పేరు తేవాలని మనస్ఫూర్తిగా ఆశీస్సులు అందిస్తూన్నాం అన్నారు

# .టీబీపై అవగాహన కార్యక్రమం విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 13 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పంజాబ్ గడ్డ ప్రాంతంలో టిబి (క్షయ) గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రామవరం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా టిబి సూపర్వైజర్ . కృష్ణవేణి మాట్లాడుతూ, టీబీ యొక్క కారణాలు, లక్షణాలు, చికిత్స మరియు నివారణ గురించి వివరించారు. మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి క్షయ వ్యాధి గురించి తెలియజేస్తూ టీబీ సోకిన వ్యక్తులు వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోవాలని రెండు వారాల పైబడి దగ్గు వచ్చినా, రాత్రిపూట చలి జ్వరం వచ్చిన, తెమడపడుతున్న, ఆకలి లేకపోయినా, బరువు తగ్గుతున్న తప్పనిసరిగా వైద్యుల్ని సంప్రదించాలని తెలియజేశారు. టీబీని నిర్మూలించడానికి ప్రభుత్వం మరియు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. టీబీ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ ఈ రాము, శ్రీనివాసరావు పీహెచ్ఎం, కృష్ణవేణి టిబి సూపర్వైజర్, ఏఎన్ఎం పద్మ, సుస్మిత ,ఆశ వర్కర్ రాజమణి, జమలయ్య, సుదర్శనం సబ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక తాళ్లగుమ్మూరు లో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత సత్యనారాయణ స్వామి 29వ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో గురువారం ఉదయం 9 గంటలకు అంగరంగ వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను వేద పండితులిచే ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మొదటగా గణపతి పూజ ,నవగ్రహ పూజ నిర్వహించిన అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతమును దంపతులచే వేద పండితులు నిర్వహించారు, సత్యనారాయణ స్వామి వ్రతం యొక్క విశిష్టతను, సత్యనారాయణ స్వామి వ్రత కథలను భక్తులకు వేద పండితులు తెలియజేశారు అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులు అందజేశారు , బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు.సాయంత్రం నాలుగు గంటల నుంచి సత్యనారాయణ స్వామి వారు సతీ సమేతంగా ఊరేగింపు కార్యక్రమం భక్తుల కోలాహలంల మధ్య కన్నుల పండుగ జరుగుతుంది ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఇలాంటి దైవ కార్యములలో పాల్గొనడం మా అదృష్టం పూర్వజన్మ సుప్రభాతంగా భావిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ పంచాయతీ లో ఓం శ్రీ నేత్రాలయ ఐ కేర్ ఆధ్వర్యంలో డాక్టర్ జి.మృదుల రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 80 మంది గ్రామస్థుల కి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శేఖర్ ఆర్ఎంపి వెంకటేశ్వర్లు నాగభూషణం,కారోబార్ రాజేందర్ ,గ్రామస్తులు పాల్గొన్నారు అని నిర్వహకులు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఎంపీడీవోలను ఆదేశించారు.గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కారాదని, అందుకు పూర్తి బాధ్యత అధికారులు వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్మించనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను నాణ్యతతో కూడిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఇళ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందుకు అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎంపిక ప్రక్రియలు అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదే విధంగా గ్రామాల్లో రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అవసరమైన దగ్గర మరమ్మత్తులు పూర్తి చేసేందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవోలను కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం పచ్చదనం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 20 మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాస రచన ఉపన్యాస పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు గురువారం నిర్వహించారు. సరోజినీనాయుడు జన్మదిన సందర్భంగా ఆమె ఫొటోకు పూల మాల వేసి నివాళులు అర్పించారు సరోజిని నాయుడు జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వేముల మధు, ఆంగ్ల ఉపాధ్యాయులు కొండూరి రజనీకాంత్, సిద్దె గంగారాజం, రాపర్తి నర్సయ్య లు పాల్గొన్నారు.




# నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 13:

మెదక్ జిల్లా. శివంపేట మండలం పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్ నూతన గృహప్రవేశ మహోత్సవానికి విచ్చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ అభ్యర్థి నీల మధు, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం, పులిమామిడి నవీన్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, పెద్దపులి సతీష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# సరోజని నాయుడు చిత్రపటానికి పూలమాలు వేసిన ఉపాధ్యాయులు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం సరోజిని నాయుడు జన్మదినాన్ని ఆంగ్ల భాష దినోత్సవం గా ప్రకటించినందున ఉపాధ్యాయులు సరోజిని నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి , మరియు ఉపన్యాస పోటీ లు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు గంద్ర దేవేందర్రావు మాట్లాడుతూ సరోజినీ నాయుడు ఆంగ్ల భాష పాండిత్యాన్ని దేశ సేవలను గుర్తు చేస్తూ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధరావత్ హన్మ ధర్మీ కుమార్తె అఖిల శ్రీనివాస్ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బొల్లికొండ గ్రామకి చెందిన స్వామి నాయక్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదావత్ శ్రీను రజిత ల , కుమార్తె దేవిక నితిన్ , వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య , మాజీ ఎంపీపీ , పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ సర్పంచ్ లు గ్రామపార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం

రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-




రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. గురువారం హెచ్ఐసీసీ నోవోటెల్ లో నిర్వహించిన హైబిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పించినట్లు వివరించారు. రాష్ట్రాభివృద్ధికి యువ నాయకత్వం చోదక శక్తిగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అత్యున్నత స్థానంలో ఉంటుందన్నారు. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేయాలని పారిశ్రామికవేత్తలను కోరారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి,హైబిజ్ టీవీ,తెలుగు నౌ ఎండీ ఎం.రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతికి ఎమ్మెల్యే కుంభం కీ ఆహ్వానం

భువనగిరి ఫిబ్రవరి 13 ప్రజా గొంతుక ప్రతినిధి.



బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని భువనగిరి నియోజకవర్గ ఉత్సవ కమిటీ చైర్మన్ కెతావత్ చిరంజీవి నాయక్ తెలిపారు. ఈ మేరకు భువనగిరి జిల్లా కేంద్రంలోని రావి భద్రరెడ్డి పంక్షన్ హాల్లో సంత్ సేవాలాల్ మహరాజ్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తునట్టు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం నుంచి భక్తులు సేవాలాల్ మహరాజ్ కి పూజలు నిర్వహిస్తారని, ఉదయం 9:21 గంటలకు మహా భోగ్ జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. వైభవంగా జరిగే ఈ వేడుకలకు హాజరు కావాల్సిందిగా కోరుతూ భువనగిరి నియోజకవర్గానికి చెందిన గిరిజన నాయకులు, సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి హైదరాబాద్ లోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించామని చిరంజీవి నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో గుగులోతు నరసింహ, దరావత్ పాండు నాయక్, బానోతు నరసింహ, ముడావత్ రాజేందర్, రాములు నాయక్, కునుసోతు మంజీ నాయక్, బుక్యా రమేష్, బుక్యా రఘ నాయక్, రవీందర్ నాయక తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ షాద్‌నగర్ జూనియర్ కళాశాల విద్యార్థులతో టీఎస్ఎస్ఓ నేతల సమావేశం

ప్రజా గొంతుక /షాద్‌నగర్,



రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని, తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ విమర్శించారు.షాద్‌నగర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడిన ఆయన, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, లేకుంటే టీఎస్ఎస్ఓ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదు. స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో జాప్యం,మెస్ %ఽ% కాస్మొటిక్ చార్జీలు మంజూరు చేయడం లేదు,గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందడం లేదు, ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పెరుగుతున్నాయి.యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడం. సెల్ఫ్-ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయకపోవడం వల్ల విద్యార్థులపై అదనపు భారం. కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం.ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం విద్యా శాఖకు మంత్రి లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపిస్తోంది"కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నుకున్నాం. కానీ, వారి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపుతోంది," అని లక్ష్మీ నివాస్ ఆరోపించారు.విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, టీఎస్ఎస్ఓ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ మండల కమిటీ సభ్యుడు సంపత్, విద్యార్థులు, ఇతర నేతలు పాల్గొన్నారు.



# టీఎన్జీవో టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడీవో మంజుల ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో టి పి ఎస్ డి ఎఫ్( తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల డిస్టిక్ ఫోరం) టీఎన్జీవో టేబుల్ క్యాలెండర్ ను జిల్లా కార్యదర్శి జి సతీష్ రాష్ట్ర కమిటీ మెంబర్ ఎండి సత్తార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో మంజుల చే ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు రమేష్, రాంబాబు ,స్వీటీ ,ప్రశాంత్ ,రవీందర్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు చంటి, ధనుంజయ ,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# సచివాలయంలో హెల్త్ క్యాంపుకు విశేష స్పందన...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



తెలంగాణ రాష్ట్ర పరిపాలనకు కేంద్ర బిందువు అయిన సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని సచివాలయ సంఘం అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చోంగ్తూ పాల్గొని కార్యక్రమానికి ప్రారంభించారు.ఈ హెల్త్ క్యాంప్,ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సౌజన్యంతో 8 రకాల టెస్టులు,ఐదు విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్ల తో సహా 35 మందితో కూడిన బృందంతో కలిసి సేవలందించారు.ఈ కార్యక్రమానికి సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై వివిధ రకాల టెస్టులతో సహా స్పెషలిస్ట్ డాక్టర్లతో కన్సల్టేషన్ జరిపి వారి సమస్యలు తెలిపి డాక్టర్ల సలహా సూచనలతో పాటు ప్రిస్క్రిప్షన్ కూడా తీసుకున్నారు.ఈ హెల్త్ క్యాంపును ఇంత విజయవంతగా నిర్వహించిన సచివాలయ సంఘం అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్, కార్యవర్గ సభ్యులకు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు,ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి తో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ జగన్నాదపురం పెద్దమ్మతల్లి ఆలయ ప్రాంగణములో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హైదరాబాద్ గాంధీభవన్ వేదికగా రేపు జరగబోయే యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రమాణస్వీకార కార్యక్రమం నిమిత్తం జిల్లా నుండి బయలుదేరిన యువజన శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి అనంతరం జరిగిన ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి తో కలిసి హాజరైన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అనంతరం దుమ్ముగూడెం మండల పరిధిలోని సుగుణాపురానికి గ్రామానికి చెందిన ఇద్దరికి ఆక్సిడెంట్అయి మ ృత్యువాతపడగా వారిని స్థానిక భద్రాచలంలోని ఏరియా హాస్పిటల్ నందు పరామర్శించి,పోలీస్ అధికారులు మరియు హాస్పిటల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి పోస్టుమార్టం చేయించి బంధువులకు మృతులను అందించేందుకు సహకరించిన ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత మంచినీటిని ప్రజలందరూ ఉపయోగించుకోవాలి

సువెన్ కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సువెన్ ఫార్మసుటికల్స్ వారి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా వస్త్రం తండా ఆరో వార్డులో నిర్మించిన సురక్షిత మంచినీటి ప్లాంట్ ను ప్రజలు ఉపయోగించుకోవాలని సువెన్ కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు అన్నారు. గురువారం 12 కంపెనీ ఆధ్వర్యంలో నిర్మించిన సురక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలం వితరణ చేసిన మాజీ కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి కుటుంబ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ సంస్థ ద్వారా ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో ప్రజలందరు సురక్షిత మంచినీటిని సద్వినియోగం చేసుకొని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల భాగస్వామ్యంతో సువెన్ పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం పలు రకాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు హెచ్ ఆర్ అడ్మినిస్ట్రేషన్ సీనియర్ మేనేజర్ బి. వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ డి సైదులు, ఫెసిలిటీ మేనేజర్ జీవన్ నాయక్, బానోతు కృష్?, వస్త్రం తండా అసోసియేషన్ పెద్దలు, మాజీ కౌన్సిలర్ నీలాబాయి లింగా నాయక్, సైదా నాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, ధారావత్ శివరాం నాయక్, సేవియా నాయక్, ఆలియా నాయక్, వార్డు ప్రజలు, సువెన్ సిబ్బంది సైదులు, పాల్గొన్నారు.

# ఎలిగేడు సహకార సంఘం నిధుల అవకతవకలకు పై చర్యలేవి

జిల్లా సహకార అధికారుల తీరుపై రైతుల అగ్రహం ప్రజా గొంతుకు ఎలిగేడు




ఎలిగేడు సహకార సంఘంలో లక్షల రూపాయల అవకతవకలపై జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు శివ పెల్లి ఎలిగేడు లాలపల్లి చీమల పేట తెలుకుంట నర్సాపూర్ గ్రామాల్లో భూముల కొనుగోళ్లలో పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగిన గోదాముల నిర్మాణాల్లో అంచనాలకు మించి సహకార నిధులు తీర్మానాలు చేసి రైతుల నిధులను దుర్వినియోగం చేసిన జిల్లా సహకార అధికారులు పాలకవర్గానికి వత్తాసు పలకడం పై రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన సంఘానికి వచ్చే నిధులను సంక్రమంగా ఖర్చు చేయవలసి ఉన్న పాలకవర్గం ఇస్తాను సారంగా తీర్మానాలు చేసి నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్న విచారణ చేసి చర్యలు తీసుకోవలసిన జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంతో నిధుల దుర్వినియోగంలో అధికారుల పాత్ర పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి , ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఎలిగేడు సహకార సంఘం లో జరిగిన నిధుల అవకతవకలపై విచారణకు ఆదేశించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.ఈ విషయమై జిల్లా సహాయ అధికారి వివరణ కోసం ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు

# గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నూతన క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 13 (ప్రజాగొంతుక):**





దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో తమ క్యాంపస్ ను విస్తరించింది. గచ్చిబౌలిలో 1.1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర?ంలో అధునాతన ప్రమాణాలతో కొత్త భవనం నిర్మించింది. ఇందులో 2,500 మంది ఉద్యోగులకు సరిపడే సదుపాయాలుంటాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, గురువారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ కుమార్,పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ లతో కలిసి మైక్రోసాఫ్ట్ కొత్త భవనం ప్రారంభించారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ మరో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించుకోవడం గర్వంగా ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర ఘ భాగస్వామ్యం ఉందన్నారు. హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్‌ను మైక్రోసాఫ్ట్ క్రియేట్ చేసిందన్నారు సీఎం. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు.ఈ సందర రేగా మైక్రోసాఫ్ట్ మరో కీలక నిర?యం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణను అందించేందుకు మూడు కొత్త ప్రోగ్రాంలను ప్రకటించింది. %ూణవాూచీూ(×)+జు ుజుూూచీ+ూచీూ% ప్రోగ్రాం పేరిట మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో %ూ×% కోర్సును పరిచయం చేసేందుకు %ూ×% ఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభిస్తోంది. దీంతో దాదాపు 50 వేల మందికి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది.%ూ×%-ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. రాష్ట్రమంతటా 20,000 మంది పరిశ్రమల నిపుణులకు నైపుణ్యాలను నేర్పిస్తుంది. %ూ×%-గవర్న్ ఇనీషియేటివ్ పేరుతో రాష్ట్రంలోని దాదాపు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు %ూ×%, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇస్తుంది. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో %ూ×% సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్థాపించనుంది. %ూ×% నాలెడ్జ్ హబ్‌తో పాటు %ూ×% అభివ ృద్ధికి క్లౌడ్-ఆధారిత మౌలిక సదుపాయాలు ఇందులో ఉంటాయి. రాష్ట్రంలో వేలాది మంది ఉద్యోగులకు ఉపయోగపడేలా రీసెర్చ్, కేస్ స్టడీస్, ఉత్తమ పరిశోధన పద్ధతులు అందుబాటులో ఉంచుతుంది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివ ృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ %ూ×% డేటా సెంటర్లలో తన పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది.రాబోయే సంవత్సరాల్లో వీటికి అదనంగా రూ. 15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. దీంతో హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌కు అతిపెద్ద డేటా హబ్‌గా అవతరించనుంది. ఈ ప్రణాళికలకు సంబంధించి మైక్రోసాఫ్ట్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

# ఒక్క సీసీ కెమెరా.... 1,000 మంది పోలీసులతో సమానంమహేశ్వరండిసిపిసునీతారెడ్డి

మహిళ పై బంగారం ఉంటే... రెండు మూడు లక్షలు మహిళ దగ్గర ఉన్నట్లే
పెద్దపులి నాగారం గ్రామంలో సీసీ కెమెరాల అవగాహన సదస్సు
ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపల్లి నాగారం గ్రామంలో... హనుమాన్ టెంపుల్ దేవాలయంలో.... సిసి కెమెరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముందుగా హనుమాన్ టెంపుల్ లో దర్శనం అనంతరం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.... ఈ కార్యక్రమానికి మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి. మరియు సిఐ వెంకటేశ్వర్లు విచ్చేశారు ముందుగా గ్రామస్తుల వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు కావలి దశరథ మాట్లాడుతూ.... మా యొక్క పెద్దపులినాగారం గ్రామంలో శాంతిభద్రతలు.. మంచిగా ఉన్నాయి ఏ పార్టీ అయినా సరే అది కాంగ్రెస్ అయినా సరే బిజెపి మరియు బిఆర్ఎస్ అన్ని పార్టీలు కలిసి ఐకమత్యంగా గ్రామంలో ఉంటాం మేము అందరం ఒక కుటుంబం లాగా ఉంటామని తెలియజేశారు పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ... పోలీస్ సిబ్బందికి విజ్ఞప్తిగా. కేసు పెట్టిన వెంటనే 24 గంటల్లో కేసు నమోదు చేయాలి అలా జరగటం లేదు అని వెంటనే దీని పైన కూడా స్పందించాలని కోరారు. మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ ఎంపీపీ మాట్లాడుతూ..... మా యొక్క గ్రామంలో... తాగి బైకులు ఎక్కువగా నడుపుతున్నారు దీనిపైన పోలీస్ సిబ్బందికి విజ్ఞప్తిగా... తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు మాజీ సర్పంచ్ రాములు నాయక్ మాట్లాడుతూ... పెద్దపులి నాగారం గ్రామంతో పాటు పడమటి తండా గ్రామంలో.. గంజాయి తీసుకుంటున్నారు దయచేసి వాటిని అదుపు చేయాలని కోరారు దీనివలన చాలా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని రాములు తెలియజేశారు పెద్దపులి నాగారం గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకున్న అనంతరం మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... పడమటితండపై నాకు సమాచారం ఉంది ఒక్క వారం రోజులలో దానిని నిర్మూలిస్తాను అని తెలియజేశారు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి మాట్లాడుతూ..... ఒక మహిళ బయటికెళ్తుందంటే.. తన ఒంటిపై బంగారం ఉంటే.... ఆ మహిళ దగ్గర ఒక ఐదు ఆరు లక్షల ఉన్నట్లు అందుకనే ఇలాంటి చర్యలు ఎక్కడ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా పెద్దపులి నాగారం గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో... ఎంతో దూరంలో హై స్పీడ్ తో వెళ్తున్న బైక్ తో సహా గుర్తించే లాగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది తాగి ఎవరు కూడా బైకులు నడపొద్దు మన ఇంటి దగ్గర మనకోసం భార్య పిల్లలు ఉన్నారని ఆలోచన చేసుకొని వెళ్లాలని సూచించారు... ఈ యొక్క కార్యక్రమంలో... మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ వార్డు మెంబర్లు వివిధ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలని గడప గడప చేర్చే భాద్యత యువజన కాంగ్రెస్ నాయకులది

- యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు సాయి సుందర్ ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

స్థానిక సంస్థల ఎన్నికల సందర రేగా కొయ్యలగూడెం గ్రామంలో యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు సాయి సుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కొయ్యలగూడెం, ఎల్లంబావి గ్రామంలో యువజన కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడప గడప చేర్చి ప్రజలకి తెలియచేసే పూర్తి బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులది అని తెలియచేసారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గౌస్ ఖాన్ ,మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలె మురళి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు భాను సీనియర్ నాయకులు వనం రాఘవేంద్ర ,యువజన కాంగ్రెస్ నాయకులు ఎర్రగుంట బాబు,పన్నాల మధు, లడ్డు,సాయి ,నవీన్,అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సరోజినీ నాయుడు జయంతి ఉత్సవాలు

**శేరిలింగంపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 13 (ప్రజాగొంతుక):**











స్వాతంత్ర్యసమర యోధులను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు.గురువారం స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీ నాయుడు జయంతి వేడుకలు కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సరోజినాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ళు, బిస్కట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోజిని 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లోని ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించారు. చివరికి బ్రిటిష్ వారి నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. ఆమె మహాత్మా గాంధీ అనుచరురాలుగా మారింది మరియు తదనంతరం 1925లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. భారతకోకి (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన ఆమె పుట్టిన రోజును 'జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని తెలిపారు. నేటి మహిళా నాయకురాళ్ళు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మహిళా సంపూర? అక్షరాస్యతకు, ఇంటా, బయటా మహిళల భద్రతకు, సంక్షేమానికి, సంపూర? మహిళా సాధికారతకు క ృషి చేయడమే ఆమెకు మవమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు సుబ్బలక్ష్మి, ఆర్. మంగ, మాధురి, మధుసూదన్ రెడ్డి తదితర అధ్యాపకులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత తో కలిసి గురువారం పెంబర్తి లో జరిగిన ప్రెస్ మీట్ లో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విధంగా హైద్రాబాదు ట్యాంక్ బండ్ పైన పాపన్న విగ్రహం ఏర్పాటు చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్రదర్శి బాయికాడి ఈశ్వరయ్య గౌడ్ ,గౌడ ఐక్య సాధన సమితి మహిళ విబాగం రాష్ట్ర అధ్యక్షురాలు పచ్చిమడ్ల మానస, గౌడ మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు కీర్తి లత గౌడ్,రాష్ట్ర నాయకులు కామరెడ్డి సంపత్ గౌడ్,పెంబర్తి గౌడ సంఘం నాయకులు బాలరాజు గౌడ్,అంబాల శ్రీనివాస్ గౌడ్,సత్యనారాయణ గౌడ్,సత్తయ్య గౌడ్,పాండరి గౌడ్ పాల్గొన్నారు.

# మారెమ్మ తల్లికి మొక్కులు సమర్పించిన మాదిగ సంఘ సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల మండలం కల్లూరు గ్రామం లో మారెమ్మ తల్లికి మొక్కులను భక్తిశ్రద్ధలతో మాదిగ సంఘం సభ్యులు సమర్పించారనీ తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రజలందరికీ మంచి సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో పాడి పశుసంపదలతో ధన ధాన్య రాశులతో. రైతుల కళ్ళల్లో ఆనందం. వెల్లివిరియాలని ఆ యొక్క దేవతను కోరుకున్నట్లు అంజయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం పెద్ద మనుషులు రాజేష్ ,నక్క రాకేష్, వనతడుపుల అజయ్, మనోజ్ ,క ృష? ,కొంతం శేఖర్, అక్షయ్, పెద్ది రాజక్క, కల్లేపల్లి గంగు, వి గంగాధర్, రాజన్న, సిద్ధి నడిపి రాజ్యం,తదితరులు పాల్గొన్నారు.



# పల్సం గణేష్ గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చిన గిర్కటి నిరంజన్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండలం అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్గురువారం నాడు ఎస్ లింగోటం గ్రామానికి చెందిన పల్సం గణేష్ గౌడ్ మరణవార్త తెల్సుకుని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి కొంత ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి గారు ,బి ఆర్ టి యు యాదాద్రి జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవ రెడ్డి గారు , బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్మాసిపేట క ృష?య్య మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు మెట్టు మెహేశ్వర్ రెడ్డి చిన్న గోని రామస్వామి నరసింహ రమేష్ వెంకటేష్ మరియు గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ

శివ తత్వం మహా శక్తివంతమైన మోక్ష మార్గం ప్రతినిత్యం సాధన చేస్తేనే సత్ఫలితాలు లభిస్తాయి..
శ్రీ శ్రీ కమ్మరి భూపాలా చారి గురుస్వామి ప్రజాగొంతుక,చౌడాపూర్:



పాలలో నుండి నెయ్యిని తీసుటకు ఎంత కష్ట పడాలో భగవంతుని సాన్నిధ్యం చేరుటకూ సాధన చేయాలని గురుస్వామి శ్రీ కమ్మరిభూపాలాచారి తెలిపారు.చౌడాపూర్ మండల కేంద్రంలో తొంబ చిన్నయ్య స్వగృహంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ అత్యంత వైభవంగా సుమారు 800 వందల మంది శివ స్వాములతో కలిసి కనుల పండుగగా గురుస్వామి శ్రీ శ్రీ కమ్మరి భూపాలాచారి,కమ్మరి నర్సింలు,ఎరుకలి యాదయ్య,మారుతీ చారి నిర్వహించారు.ఈ సందర్బంగా కమ్మరి భూపాలా చారి గురుస్వామి మాట్లాడుతూ...శివ స్వాములు సమయానికి పూజ కార్యక్రమలను సందర్శించి శివానుగ్రహం పొందాలని అన్నారు.అలాగే శివ పంచాక్షరీ మంత్రమంలో ఆ పరమేశ్వరుడు దాగి ఉన్నాడని,సాధన ద్వారా దర్శన భాగ్యం కలుగుతుందని అన్నారు. ఎనకటి (పురాతన) కాలంలో యోగులు,ఎళీశీషులూ తదేక నిష్టతో తపమాచరించి శివానుగ్రహం పొందేవారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోండి యాదయ్య,సత్య నారాయణ,రామక ృష?,నర్సింలు,వెంకట్ రాం రెడ్డి,చౌడాపూర్ గురుస్వాములు కమ్మరి నర్సింలు,ఎరుకలి యాదయ్య,జకారం గురుస్వామి మారుతీ చారి,కుల్కచర్ల చెన్నయ్య,హరీష్,అంజి,నర్సింలు,శివ స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండలంలో దాస్ సేవా సమితి

ఆధ్వర్యంలో దాదాపు 16 ఉన్నత పాఠశాలలో



మైక్ సెట్ మరియు ప్రింటర్ ఇవ్వటం జరిగింది. ఒక చౌటుప్పల్ మండలం కాకుండా చిట్యాల, పోచంపల్లి మరియు నారాయణపూర్ మండలాల్లోని పాఠశాలలకు కూడా ఈ దాస్ సేవా సంస్థ సౌజన్యంతో సుమారు పది లక్షల రూపాయల విలువైన వస్తువులు బహుకరించారు. దీనికి మొత్తం ప్రేరణ కల్పించిన వ్యక్తి నర్సింగ్ రావు సార్ గారు తూప్రాన్ పేట ప్రధానోపాధ్యాయులు మండలములో ఉన్నటువంటి అన్ని పాఠశాలకు మౌలిక వసతుల్లో భాగంగా ఇవి కల్పించడం జరిగింది. మరియు చౌటుప్పల్ మండల విద్యాశాఖ అధికారి గురువారావు గారు దాసు సేవా సంస్థ వారికి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేసారు. పర్యవేక్షకులు నరేష్, సాయికుమార్ మా దాస్ సేవా సమితి యొక్క ఉద్దేశ్యం ప్రధానంగా పేద విద్యార్థులకు కూడా తక్కువ కాకుండా అన్ని వసతులు సమకూరాలని, వాళ్ళ చదువులో ఉన్నత స్థాయిలకు రాణించాలని ఆశయంతో ఇటువంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలియచేయడం జరిగింది. దాస్ సేవా సమితి, హైదరాబాద్ వారు మన మండలంలోని 25 పాఠశాలల వరకు 17 అహూజా మైక్ సెట్లు మరియు లేజర్ ప్రింటర్స్ ఇచ్చారు. ఈ దాస్ సేవాసమితి వారు గతంలో కూడా మా తూప్రాన్ పేటకు చాలా సాయం చేశారు టాయిలెట్స్ కట్టించారు ఫర్నిచర్ ఇచ్చారు అని నరసింహరావు గారు తెలిపారు. ఈ విషయం గురించి దాస్ సేవా సంస్థ వారిని లింగోజిగూడెం %గ్రానూ% తెలుగు పండిట్ బండి అనిల్ కుమార్ గారు అభినందించారు. ఈ కార్యక్రమం లో %వీజూ% ఈ గురువారావు %వీచీూ% నరసింహం రావు గారు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నలంద హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ వేడుకలు...

## ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల నలంద హైస్కూల్లో గురువారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను నివేదికలను ప్రదర్శన బోర్డులను తిలకించి అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చాలా చక్కగా వారి ప్రతిభను కనబరచడం జరిగిందని ఇలాంటి సైన్స్ ఫెయిర్ ల వల్ల విద్యార్థులను స ృజనాత్మకతను బయటకు తీయవచ్చునని తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన విషయం పరిశోధన సమయంలో విద్యార్థులు క ృషి చేసిన అంశాలను కలిగి ఉంటుంది ఇది పరిశోధనల పనుల పరిధిని ఒక ప్రయోగంలో జరిగిన సంఘటన వివరాలను చూపుతోందన్నారు ఇంత చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసిన నలంద పాఠశాల యజమాన్యానికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు కోరుట్ల పట్టణ శివారు ప్రాంతాలు జగిత్యాల రోడ్డులో పాలిటెక్నిక్ కళాశాల మెట్పల్లి రోడ్డులో వెటర్నరీ కళాశాల ఉండడం కోరుట్ల పట్టణానికి తలమానికమన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింహారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి నాయకులు పుప్పాల ప్రభాకర్ ఆడేపు మధు శీలం వేణుగోపాల్ ఏంబేరి నాగభూషణం కరుణాకర్ రావు సైదు గంగాధర్ సోగ్రాభి ఎడ్ల రమేష్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్,యూత్ కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ పాషా జెట్టి చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్ రాజు తునికి సాయి,కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు నలంద పాఠశాల నిర్వాహకులు నాగేంద్ర కుమార్ పద్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఆర్మీ జవాన్ మనోజ్ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

నిందితులపై ఎస్సి ఎస్టీ కేసుతో పాటు హత్యానేరం కేసు నమోదు చేయాలి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి :13




ఖమ్మం జిల్లా బోనకల్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బుదాల మనోజ్ పై మొన్న రాత్రి చింతకాని పోలీస్ స్టేషన్లో దాడి చేసిన ఘటనపై దాడికి పాల్పడిన వ్యక్తి పై ఎస్సి ఎస్టీ కేసుతోపాటు హత్యానేరం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు ఈ మేరకు గురువారం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను ఒక ప్రకటన విడుదల చేశారు కొండేటి శ్రీను మాట్లాడుతూ ప్రజలకు రక్షణ ఉండే పోలీస్ స్టేషన్ లోనే పోలీసులు చూస్తుండగానే దళిత ఆర్మీ జవాన్ పై దాడి చేసి కులం పేరుతో దూషించిన గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు దేశ సరిహద్దుల్లో పని చేసిన వ్యక్తిని కులంపేరుగో దూషించడం పోలీసు స్టేషన్ లొనే దౌర్జన్యం చేయడాన్ని పోలీసులు ఏ మాత్రం ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవలన్నారు ఇప్పటికే కేసులో ఉన్నటువంటి వ్యక్తి గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన మరో దళిత యువకులైనటువంటి కొందరు వ్యక్తులు నా కు మద్దతుగా వీడియోలో చెప్పకపోతే చంపుతాం అని బెదిరిస్తున్నాడని చెప్పారు. అరెస్టు చేయకపోతే ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు అరాచకవాది నుండి దళిత యువకులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

# బైరి యుద్ధం మూఢ నమ్మకాలపైనే దేవుడు మీద కాదు

నెను ఎందుకు నాస్తికున్ని అయ్యాను అనే భగత్ సింగ్ రాసిన పుస్తకంతో ఆయన జీవితం ప్రభావితంతమ్ముడి సురేష్ మరణం మూడ నమ్మకాల నిర్మూలనకు బలమైన దారులు వేసిందిఆయన ఇంటర్ లో ఒక సబ్జెక్టు ఫెయిల్ కానీ ఉద్యమాలు చేస్తూనే పీ హెచ్ డి సాధించాడుఆయన పీ హెచ్ డి మూడ నమ్మకాలు ప్రభుత్వ పాలన అనే అంశపైనే తన ప్రయాణంలో వందల మందికి ఉపన్యాసకులుగా మెజీషియన్లుగా మార్చిన ఘనత అతనిది ఆయన లక్ష్యం మతాలను ,దేవుళ్ళని కించపరచడం కాదు దోపిడీ నీ అరికట్టడం .....మూడనమ్మకాల నుండి ప్రజలను చైతన్యం చేయడం కోసం తన జీవితాన్నే పనంగా పెట్టిన వైనంఎం ఎన్ ఎస్ ఆవిరావేంతో బలమైన క్యాడర్ తో కొనసాగుతున్న తన ప్రయాణంప్రాణం మీదికి వచ్చిన నమ్మిన క్యాడర్ సపోర్ట్ చేయకున్నా ఎక్కడ కూడా వెనక్కి తగ్గని ధైర్యశాలి అతడుఆయన ప్రయాణానానికి ఆయన భార్య గాండ్ల సుజాత హే అండా దండ బుద్ధుడు, పులే, అంబేద్కర్, పేరియర్ ఆశయాల వారసుడు అతడు తెలంగాణ పెరియర్ గా తన క్యాడర్ నుండి గుర్తింపు డాక్టరు బైరి నరేష్ ప్రస్థానంపై స్పెషల్ స్టోరీ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



డాక్టర్ బైరి నరేష్ ప్రముఖ హేతువాది, యువ సంఘ సంస్కర్త, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఉద్యమ నాయకుడు, విద్యావేత్త, సైకాలజిస్ట్, పాపులర్ యూట్యూబర్, భారతీయుల మూల సిద్ధాంతం అయినటువంటి చారువాక లోకాయుతుల సిద్దాంతం నిరంతరం ప్రచారం చేస్తూ ఉంటారు. డాక్టర్ బైరి నరేష్ తెలంగాణ రాష్ట్రం, హన్మకొండ జిల్లా, కమలాపూర్ మండలం, రాములపల్లి గ్రామానికి చెందినవారు. అమ్మ అన్నపూర? బీడి కార్మికురాలు, నాన్న ధర్మయ్య హేతువాద సంఘాల వల్ల ప్రభావితుడైన బైరి నరేష్ బాల నాస్థికుడుగా మారి, తన చిన్నతనం నుండి భౌతిక వాదం వైపు ప్రయాణించారు. బుద్ధుడు , పూలే, అంబేద్కర్ ల గురించి తెలుసుకున్నారు. ఎన్నో సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారు. 2009 లో కులాంతర వివాహం చేసుకున్నారు. వారి ఇద్దరు కుమారులు ప్రశ్నోదయ్, జ్ఞానోదయ్ లు కూడా తండ్రి బాటలోనే పయనిస్తున్నారు. తన జీవిత భాగస్వామైన గాండ్ల సుజాత సహకారంతో "మూఢనమ్మకాల నిర్మూలన సంఘం" స్థాపించి, జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎన్నో ఆదర్శ వివాహాలు జరిపించారు. పెరియార్ పట్ల ఆకర్షితుడైన బైరి నరేష్ "మూఢనమ్మకాలు, ప్రభుత్వ పాలన పై ప్రభావం" అంశంపై రీసెర్చ్ చేసి, ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్డీ పూర్తి చేసి, డాక్టరేట్ పట్టా పొందారు. సమాజంలో ఉన్న అసమానత, వివక్ష, మూఢ విశ్వాసాలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. రాములపల్లి అనేది తక్కువ జనాభా కలిగిన ఒక చిన్న పల్లెటూరు. ఆ ఊరిలో ఉన్న శూద్ర కులాలు అన్నింటిలో అత్యంత చిన్న కులంగా భావించే పద్మశాలి కులానికి చెందినవాడు బైరి నరేష్. పద్మశాలి కులం కంటే తక్కువ కులం అనేది ఆ ఊరిలో లేకపోవటంతో, మిగితా ధనిక కులాలకు చెందినవారంతా పద్మశాలి కులాన్ని నిమ్న కులంగానే పరిగణించేవారు. దీంతో తను, తన కుటుంబం, తన కులానికి చెందిన ఇతర కుటుంబ సభ్యులంతా పేదరికం, కుల వివక్ష, చీత్కారం, అడుగడుగునా అణచివేతకు గురైనవారే. తన నాయనమ్మ బైరి కనుకమ్మ చెప్పే కథలు, పురాణాలను వింటూ పెరిగాడు. కథలు, పురాణాలు వింటున్నప్పుడు తనలో ఎన్నో ప్రశ్నలు రేకెత్తేవి. ఆ ప్రశ్నలకు మాత్రం నాయనమ్మ సరైన సమాధానం చెప్పేది కాదు. చెప్పింది వినాలి తప్పా ఇలాంటి ప్రశ్నలు అడగవద్దు అని దబాయించేది నాయనమ్మ. ఐనప్పటికీ తన దృష్టికి వచ్చే అనేక గుడ్డి నమ్మకాలను ప్రశ్నిస్తూ వచ్చాడు. తనలో ప్రశ్నించేతత్వం రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. సమాజంలోని అసమానతను చూసి, తరతరాలుగా ఈ సమాజాన్ని పట్టి పీడిస్తున్న మూఢనమ్మకాలను ఎలా రూపుమాపాలి అని తపించిపోయేవాడు. హేతువాద సంఘాల సాన్నిహిత్యంతో, దేవుళ్లు - దయ్యాలు అనేవి మానవ కల్పితాలు మాత్రమే అని గ్రహించి, తన చిన్నతనంలోనే బాల నాస్తికుడిగా మారిపోయారు డా. బైరి నరేష్. పండుగల పూట తన తోటి పిల్లలు కొత్త బట్టలు వేసుకుని, సరదాగా గడుపుతుంటే, తను మాత్రం చిరిగిన బట్టలతో ఇతరులకు చెందిన పశువుల పాకలో పెంటను శుభ్రం చేసి, ఆ పెంటను తలపై మోస్తూ కుప్పగా వేసేవాడు. ఊరి వీదుల్లో తిరిగి పశువుల పెంటను సేకరించి, అది అమ్ముకుని కొంత డబ్బును సంపాదించేవాడు. ఊరిలోని ఆసాములు వరిపంట కోసిన తర్వాత, అక్కడక్కడా మిగిలిపోయిన వరి పైరు కాడలను పరిగెగా ఏరుకుని, వాటి నుంచి దాన్యపు గింజలను తీసి, తన కుటుంబానికి తిండి గింజలుగా భద్రపరుచేవాడు. సొంత భూమి, పశు సంపద లేక కడు పేదరికాన్ని అనుభవించాడు. 6వ తరగతి చదివేటప్పుడు తన చురుకైన తెలివితేటలను గుర్తించిన ఉపాధ్యాయులు నరసింహస్వామి, భగత్ సింగ్ స్వయంగా రచించిన "నేను ఎందుకు నాస్తికున్ని అయ్యాను" అనే పుస్తకాన్ని బైరి నరేష్ కు బహుమతిగా ఇచ్చారు. ఆ పుస్తకం బైరి నరేష్ ను మరింత ప్రభావితం చేసింది. ఒంటిపై సరియైన బట్టలు కూడా లేని పేదరికాన్ని ప్రత్యక్షంగా చూసిన ఆ ఉపాధ్యాయుడు తన సొంత డబ్బుతో బైరి నరేష్ కు కొత్త బట్టలు కొనిచ్చారు. ఆ ఉపాధ్యాయుడి సహాయం, ప్రోత్సాహంతో స్కూల్ విద్యను పూర్తి చేశాడు. పాఠశాల ఉపన్యాస పోటీల్లో పాల్గొని, జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బహుమతిని అందుకున్నాడు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ ర్యాంకు సాధించాడు.బైరి నరేష్ 18 ఏళ్ల వయసులో, తన తమ్ముడు సురేష్ అనారోగ్యానికి గురయ్యాడు. తన తల్లి తాను నమ్మి, కొలిచే దేవుళ్ళకు పూజలు చేస్తూ, ఉపవాసం ఉంటూ, గ్రామ దేవతలను కొలుస్తూ, భూత వైద్యులు, మాంత్రికుల దగ్గరికి తీసుకెళ్లి, దర్గాలో తాయత్తులు కట్టించటం, చర్చిలో ప్రార్థనలు చేయించటం వంటి అనేక తంతులు చేసింది. వాటితో ఎలాంటి ఉపయోగం లేకపోగా సురేష్ ఆరోగ్యం మరింత క్షీణించింది. అమ్మ చేస్తున్న తంతులను వ్యతిరేకించిన బైరి నరేష్ తమ్ముడిని ఆసుపత్రికి తీసుకెళ్లాలని పట్టుపట్టటంతో, సురేష్ ను చివరి దశలో ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించటంతో, ఇన్నాళ్లు ఎందుకు ఆసుపత్రికి తీసుకురాలేదంటూ వైద్యులు మందలించారు. సురేష్ జబ్బు బాగా ముదిరిపోయిందనీ, బ్రతికించటం కష్టమని చేతులెత్తేశారు. మూఢవిశ్వాసాలను నమ్మి, కాలయాపన చేసి, సరియైన సమయానికి వైద్యం అందించకపోవటంతో తన తమ్ముడు ఆసుపత్రిలోనే మృత్యువాతపడ్డాడు. ఆ విషాధ సంఘటన బైరి నరేష్ ను ఎంతగానో కలచివేసింది. సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలు, నిరుపేద, నిరక్షరాస్యుల జీవితాలపై చూపే చెడు ప్రభావాన్ని స్వయంగా అనుభవించిన బైరి నరేష్, మూఢనమ్మకాలను నిర్మూలించాలని అనుకున్నాడు.పుస్తకాలు చదవడం అలవాటు చేసుకున్నాడు. ఎంతో వైభవమైన హరప్పా నాగరికతను, బుద్ధుడి, అశోకుడి శాసనాలు పరిశీలించాడు. పూలే, అంబేద్కర్, పెరియార్ ల సంఘ సంస్కరణలు తెలుసుకుని స్ఫూర్తిని పొందాడు. ఎన్నో ప్రదేశాలను స్వయంగా తిరిగి అధ్యయనం చేశాడు. ఆయా ప్రదేశాల్లోని ప్రజల పరిస్థితులు, ఆచారాలు, సంప్రదాయాలు, అలవాట్లు, చైతన్యాన్ని గమనించి పోల్చి చూశాడు.ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు తన ఊరి నుంచి హుజురాబాద్ లోని తన కాలేజీకి సైకిల్ పై వెళ్ళడం వల్ల సరైన సమయంలో చేరుకునేవాడు కాదు. దీంతో మొదటి క్లాస్ లు మిస్ అయ్యి, పరీక్షా ఫలితాల్లో ఒక సబ్జెక్టు ఫేయిల్ అయ్యాడు. తర్వాత జమ్మికుంట లో ఓపెన్ డిగ్రీలో చేరి, అదే సమయంలో కన్నూరులోని సిద్దార్థ స్కూల్ లో టీచర్ గా పనిచేసాడు. డిగ్రీ పూర్తైన తర్వాత ఉన్నత చదువుల కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ప్రవేశ పరీక్ష రాసి, సీటు సంపాదించి, ఎం ,ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదువును పూర్తి చేశాడు.పీజీ చదువు పూర్తి కాగానే, ఉపాధి హామీ పథకం లో ఉద్యోగం సంపాదించాడు. ఆ క్రమంలో తన ఊరిలో ఉపాధి హామీ పథకాన్ని తనే మొట్టమొదటి సారి ప్రారంభించి, ఊరిలోని నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పని కల్పించాడు. ఐనా తన చదువును ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా తన చదువు కొనసాగిస్తూనే వచ్చాడు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏం. ఎస్ సి ఫిజియాలజీ చదివి, పట్టాను పొందాడు. పీజీ డిప్లొమా ఇన్ కౌన్సెలింగ్ (రెండు సంవత్సరాలు), బి.ఈ. డీ , ఎమ్ హెచ్ ఆర్ ఎం పిజి పట్టాను పొందాడు. మూఢనమ్మకాలు, ప్రభుత్వ పాలన పై ప్రభావం లో రీసెర్చ్ చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా పీహెచ్డీ పట్టాను పొంది, బైరి నరేష్ కాస్త డా. బైరి నరేష్ గా గౌరవం సాధించారు. ప్రస్తుతం మాస్టర్ జర్నలిజం చదువుతూనే, మరోవైపు ఎల్ .ఎల్. బి చదువును కొనసాగిస్తున్నారు. 3,643 పుస్తకాలతో తన ఇంటిలో ఒక లైబ్రరీని ఏర్పాటు చేసుకున్నారంటేనే, తనకు చదువుపై ఎంతటి మక్కువ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఓ వైపు తన చదువు కొనసాగిస్తూనే మరోవైపు డా. జయగోపాల్ స్థాపించిన భారత నాస్తిక సమాజం లో రాష్ట్ర నాయకుడిగా ఎదిగి, సభలు నిర్వహించి, అధ్యక్షత వహించారు. ఎన్నో సామాజిక సభల్లో వక్తగా ప్రసంగించారు. తన చేతుల మీదుగా మహనీయుల వందలాది విగ్రహ ఆవిష్కరణలు చేశారు. ఇప్పటి వరకు దాదాపు ఐదు వేల సభల్లో ప్రసంగాలు ఇచ్చారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించటం కోసం 2004 లో డా. జయగోపాల్, జె. సారయ్య, వర ప్రసాద్, నాగరాజులతో కలిసి సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ ఎస్ ఎఫ్) స్థాపించి, వ్యవస్థాపక అధ్యక్షులుగా 14 సంవత్సరాలు నిర్విరామంగా కృషి చేశారు. 2018 నుంచి 2023 ఆగస్టు 15 వరకు భారత నాస్తిక సంఘానికి నాయకత్వం వహించారు. అనేక సందరాలేలో 12 వందల మందితో రక్తదానం చేయించారు. తను స్వయంగా 18 సార్లు రక్తదానం చేశారు. మేధావులను, రాజకీయ నాయకులను సైతం ప్రభావితం చేసే స్థాయిలో తన ప్రసంగాలు ఉంటాయి. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాల్లో పాల్గొని, సకల జనుల సమ్మె నీరు కారుతున్న సమయంలో సింగరేణి కార్మికులను చైతన్యపరచటాన్ని తన భుజాన ఎత్తుకుని, గోలేటి నుంచి సత్తుపల్లి వరకు సింగరేణి బొగ్గు బావుల కార్మిక క్షేత్రాలలో వందలాది ప్రసంగాలను ఇచ్చి, సకల జనుల సమ్మెను నిలబెట్టారు. మంచిర్యాలలో బైరి నరేష్ పై జరిగిన దాడికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బందును పాటించిన విషయం అందరికీ తెలిసిందే. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆమరణ నిరాహార దీక్షను కూడా చేసి, ప్రాణాపాయ స్థితికి చేరుకోవటంతో పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్, కేసిఆర్, విమలక్క, కోదండరామ్, మల్లెపల్లి లక్ష్మయ్య బైరి నరేష్ ను పరామర్శించి, విషమించిన బైరి నరేష్ ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పోరాటం రైలు రోకో, దానికి ప్రాణం పోసి, ఉప్పల్ కేంద్రంగా ఉత్తర, దక్షిణ భారత దేశానికి మధ్య రైలు సంబంధాలను నిలిపివేసిన ఉప్పల్ రైలు రోకుకు నాయకత్వం వహించారు. సాగర హారానికి వేలాది మందిని తరలించిన నాయకుడు బైరి నరేష్. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో జరిగిన అనేక ఉద్యమ కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. కర్నూలు వరద బాదితులకు సహాయక చర్యల్లో పాల్గొని, దుస్తులు మరియు ఔషదాలు పంపిణీ చేశారు. ఇందుకుగానూ బైరి నరేష్ మరియు సహచరులను అప్పటి ఆ జిల్లా కలెక్టర్ సన్మానించారు. తన సొంత ఊరిలో సంపూర? అక్షరాస్యత సాధించుటకు కృషి చేసినందుకుగానూ, అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ దేవబ్రతకంఠ చేతుల మీదుగా ప్రత్యేక పురస్కారం అందుకున్నారు. సమాజంలో మూఢ నమ్మకాలపై చైతన్యం కల్పించేందుకు తను చేసిన సుదీర్ఘ ప్రయాణంలో వందలాది మందికి మ్యాజిక్ మాస్టర్ గా ట్రైనింగ్ ఇచ్చారు. సైకాలజిస్ట్ గా దాదాపు 2 లక్షల మంది విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ లు ఇచ్చారు. వేలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులకు, తమ పిల్లలతో ఎలా ప్రవర్తించాలో మెలుకువలు నేర్పారు. కోచింగ్ సెంటర్ లలో, విశ్వవిద్యాలయాల్లో క్లాస్ లు చెప్పి, చదువుపై ఆసక్తి పెంపొందించే వారు. మనుషుల మధ్య ఉన్న వివక్షను తొలగించేందుకు ఇప్పటి వరకు 235 కులాంతర, మతాంతర, ఆదర్శ వివాహాలు జరిపి, విశిష్ట సేవలు అందించి జాతీయ నాయకులుగా ఎదిగారు. తన బైరి నరేష్ యూట్యూబ్ చానల్ లో రెండు లక్షల పై చిలుకు ఉన్న ఫాలోవర్స్ కు అనేక విషయాలను భోదిస్తున్నారు. తను చేసిన కార్యక్రమాలకుగాను నెల్లూరు నుండి యంగ్ పెరియార్ అవార్డు ను పొందారు. తనలా ఆలోచించే వాళ్లందరిని ఒక చోటికి చేర్చి, మూఢనమ్మకాల నిర్మూలనపై ఉపన్యాస, నాయకత్వ, ఆర్గనైజింగ్ పై శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి మెలుకువలు నేర్పించారు. 2 లక్షల కిలోమీటర్లు పైనే సాగిన ఈ సామాజిక ఉద్యమ ప్రయాణంలో అనేక బహుమతులు, వేలాది సన్మానాలు అందుకున్నారు డా. బైరి నరేష్.ఇంత చేసిన డా. బైరి నరేష్ పై కొందరు స్వార్థపూరిత రాజకీయ నాయకులు ఉద్దేశపూర్వకంగా కొందరిని రెచ్చగొట్టి, రాష్ట్రంలో అశాంతి నెలకొల్పి, జైలుకి వెళ్లేలా కుట్రలు చేశారు. అన్ని నిర్బంధాలను ఎదుర్కొని తన జీవిత భాగస్వామి సుజాత, సోదరుడు బైరి అచ్యుత్ రాజ్,పల్లం తాతయ్య, నాస్తిక్ రాకేష్, వేదాంత్ మౌర్య, పగడాల లోకేష్, డా. చిలుక అశోక్ బాబు, వరుణాసుర, మోహన్ నాయక్, గండీడు వెంకటేష్, వెంకటయ్య, గోమాత సందీప్, రాజ సమ్ములు, అజయ్,వల్లభ శ్రీను,అరుణ్ బిహెచ్ఇల్ బండి మొగిలి,శ్రీరంగాచారి,కెకెరాజా,మరియు తనతో నడిచే కొంతమంది యువ మిత్రుల సహకారంతో సమస్యలను అధిగమించి, ఇప్పటికీ తన ప్రయాణం కొనసాగిస్తూనే ఉన్నారు. అనుకోని వివాదాల కారణంగా భారత నాస్తిక సంఘం నుండి బయటకు రావాల్సి వచ్చింది. సమాజంలో వేళ్లూనిన మూఢ నమ్మకాలు, చేతబడులు, మంత్రాలు, బాబాలు, దేవుళ్లు, దయ్యాల పేరుతో జరుగుతున్న మోసాలు, దారుణాలను ప్రశ్నించేందుకు "మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం" ఏర్పాటు చేసి, ప్రజలను చైతన్య పరుస్తూనే వున్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో సంఘం సంవత్సర కాలంలోనే చాలా బలంగా నిర్మాణం జరిగింది. క్రియాశీల నాయకులు, కార్యకర్తలతో విశాఖ పట్టణంలో మూడు రోజులపాటు నిర్వహించిన మొదటి జాతీయ మహాసభలు విజయవంతం అయ్యాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కరా?టక, మహారాష్ట్ర, తమిళనాడు మరియు ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో సభ్యులు, నాయకులు వారి బాధ్యతలు చురుకుగా నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం ప్రజ్ఞా సైకాలిజీ %ఊ% సోషల్ సర్వీస్ సెంటర్ ద్వారా క్లాసులు నిర్వహిస్తూ, కులాంతర, మతాంతర వివాహితులకు అండగా నిలుస్తూ, మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తున్నారు.ఏం ఎన్ ఎస్ ఆవిరావేంతో బలమైన క్యాడర్డాక్టర్ బైరి నరేష్ పై దాడికి ముందు ఆయనతో ఉండే క్యాడర్ అంత దాడి తర్వాత చాలా వరకు చెల్ల చేదురు అయ్యారు .కొందరు ఇంకా ప్రయాణిస్తూనే ఉన్నారు. అంతలోనే భారత నాస్తిక సమాజం నుండి ఆయన్ని తొలగిస్తున్నాము అనే ప్రకటన రావడంతో ఆయనే స్వఛరేదంగా అందులో నుండి బయటికి వచ్చేసాడు. తర్వాత కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని తన జీవిత సహచరి గాండ్ల సుజాత ప్రోత్సాహంతో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం (ఏం ఎన్ ఎస్ ) అనే సంఘానికి పురుడు పోశారు. అసలు నాస్తిక సంఘాలు అంటేనే ప్రజల్లో వ్యతిరేక భావన ఉండి అందులో చేరే సభ్యుల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. అలాంటిది ఆయన సంఘం పెట్టగానే చాలామంది ఈయన ఎన్నో రోజులు ఉండదు లె అనే భావనతో ఎగతాలు చేసిన సందరాలేు కూడా ఉన్నాయి. కానీ ఆయన అలాంటి వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా ఆయన స్టైల్ లో పని చేసుకుంటూ వెళ్లారు .ఆయన పని ఎంత వేగం పెరిగింది అంటే భారత నాస్తిక సమాజం కోసం పది సంవత్సరాలు కృషి చేస్తే కూడగట్టిన తన బలగాన్ని ఏం ఎన్ ఎస్ ఆవిరావేంతో కేవలం రెండు సంవత్సరాల కంటే తక్కువ కాలంలో దానికి రెట్టింపు రెట్లలో తన బలగాన్ని తమ వద్దకు సంపాదించుకున్నాడు .ఇటీవలి వైజాగ్ మూడు రోజుల సభలలో, ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ గడ్డపై సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలలో తన బలగాన్ని ప్రదర్శించడంతో నాస్తిక ,ప్రజాసంఘాల, రాజకీయ, మతతత్వ పార్టీల నాయకులు ఆశ్చర్యానికి గురయ్యారు .ఇప్పుడు తన క్యాడర్ ఎంత బలంగా ఉంది అంటే ఆయన సజీవంగా లేకున్నా కూడా ఆయన ఆశయాలను బలంగా ముందుకు తీసుకెళ్లే జ్ఞానంతో ఆయన క్యాడర్ నీ సిద్ధం చేసుకున్నాడు .త్వరలో ఆయన బలగాన్ని అంతా ప్రదర్శించే కార్యక్రమం కూడా మరొకటి పెట్టుకున్నాడు అని సమాచారం, ఆ బలగ ప్రదర్శన కనక విజయవంతం అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో బైరి నరేష్ న పేరు ఒక సంచలనంగా మారుతుంది అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు . అయినా ఆయన ఆశ గొప్పది, ఆయన స్వార్థం లేని ఉద్యమాలు నిర్మిస్తున్నాడు, ఆయన తన తోటి ప్రజా సంఘాలను ఉద్యమకారులను కలుపుకొని పోయే తత్వం కలవాడు, ప్రతి ఒక్కరూ ఆయనకు సహకరించి మూఢనమ్మకాల నిర్మూలనలో సహకారం అందించాలని మనం కూడా మనసారా కోరుకుందాం.











# ప్రాంతీయరవాణాఅథారిటీ సభ్యులుగా...

నారాయణపురంపల్లి.సతీష్ రెడ్డి నియామకం.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.




ఏఐసీసీకార్యదర్శి,అలంపూర్,మాజీశాసనసభ్యులుడాక్టర్,ఎస్.ఎ.సంపత్కుమార్ఆదేశాల మేరకు,జోగులాంబ గద్వాల జిల్లా రవాణా అథారిటీ సభ్యుడిగా మానవపాడు మండలం నారాయణపురంగ్రామానికి చెందిన పల్లి. సతీష్ రెడ్డి నియమింపబడ్డారు కాంగ్రెస్,పార్టీకిచేసినసేవలకుగానువారినిగుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం వారికి ఇట్టి గౌరవంతోసత్కరించింది జోగులాంబగద్వాలజిల్లా ప్రాంతీయ రవాణా అధికారిఆఫీసులోప్రమాణ స్వీకారంచేసినసతీష్ రెడ్డి.అనంతరం బల్లి సతీష్ రెడ్డిమీడియాతోమాట్లాడుతూ,ఇట్టిఅవకాశాన్నిదుర్వినియోగంచేసుకోకుండా రాష్ట్రంలో రోడ్డు భద్రత విషయంలో తన వంతుబాధ్యతలునిర్వహిస్తాననిరోడ్డుప్రమాదాలనివారణకుతగుచర్యలుతీసుకుంటాననిప్రభుత్వంలోజరిగేలోటుపాట్లను సవరించి మెరుగైన రోడ్డు రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని గద్వాల జిల్లా లో రోడ్డు భద్రత పై ప్రత్యేక శ్రద్ధచూపిస్తానని సతీష్ రెడ్డి న్యూస్ టుడే కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిమరియుతెలంగాణ టెలికాం డైరెక్టర్ ఇస్మాయిల్, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారాంరెడ్డి,జోగులాంబ దేవాలయం డైరెక్టర్ జగన్ మోహన్ నాయుడు,అల్లంపూర్ మండల అధ్యక్షుడు అడ్డాకుల రాము,డీసీసీ జనరల్ సెక్రటరీ సిరాజ్, ఇటిక్యాలమండలఅధ్యక్షులు రుక్మానందరెడ్డి,ఉండవెల్లిమండలఅధ్యక్షులుగోపాల్,ఐజమండల అధ్యక్షుడు జయన్నఎర్రవల్లిమండలఅధ్యక్షుడువెంకటేష్,మానవపాడుపరమేష్,నారాయణపురం ఎస్ భాస్కర్ రెడ్డి, ఎండి రఫీ, కెఎంఆర్ రాజ్ కుమార్, వీరారెడ్డి, లక్ష్మీ రెడ్డి, గొల్ల వెంకట్ రాముడు,నరేష్,కాంగ్రెస్ పార్టీకార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ లో దూకి వృద్ధురాలు మృతి

ప్రజా గుంతుక ప్రతినిధి ఎలిగేడు



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన పొన్నం కనకమ్మ 78 అనే వృద్ధురాలు గురువారం ఎస్సారెస్పీ కాలువలో దూకి మ ృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు ఎస్సై కథనం ప్రకారం మ ృతురాలు భర్త 30 సంవత్సరాల క్రితం మ ృతి చెందాడని ఒక కొడుకు ఇద్దరు కూతుళ్ల ను తానే పెంచి పోషించిందని మూడు సంవత్సరాల నుండి మతిస్థిమితం సరిగ్గా లేక ఎవరు కలిసినా నేను చనిపోతానని అందరితో చెప్పేదని మధ్యాహ్నం సమయంలో ఎస్సారెస్పీ నాలు వెంట తిరుగుతూ కెనాల్ లో పడిపోగా ప్రభుత్వ పాఠశాలలో పీఈటి కాంగ్రెస్ నాయకుడు కొండ తిరుపతి గౌడ్లు గమనించి అతి కష్టం మీద ఆమెను కాపాడి కొనవిపిరితో ఉన్న ఆమెను ఇంటికి తీసుకుపోగా కొద్దిసేపటికే మ ృతి చెందిందని తెలిపారు మ ృతురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎంపీడీవో భాస్కరరావు ప్రజా గొంతుక ఎలిగేడు




గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రజలదేనని ఎంపీడీవో భాస్కర రావు అన్నారు గురువారం ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ ముప్పిరి తోట గ్రామాల్లో పారిశుద్ధ పనులు పైప్ లైన్ లీకేజీలు ఉంటే మరమ్మత్తులు చేయాలని సూచించారు వేసవిలో మంచినీటి సరఫరకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్ కార్యదర్శి లలిత తో పాటు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల అమలులో విఫలమైంది

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:




కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు.భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ అధ్యక్షతన ఉమ్మడి వరంగల్,నల్లగొండ,ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్యశాల అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి సరోత్తం రెడ్డి మన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తి మరియు ఉపాధ్యాయుల సమస్యలపై దశాబ్దాల పోరాటం చేసిన వ్యక్తి శాసనమండలిలో ఉపాధ్యాయుల తరపున ప్రశ్నించే గొంతు గా నిలబడే వ్యక్తిగా ఉంటారని మరియు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ నే ప్రజలు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రజలు మోదీ నాయకత్వం వైపు చూస్తున్నారని మొన్న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎలక్షన్లలలో ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీ పాలన చూసి విసుగెత్తి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టారని తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ని అత్యధిక మెజారిటీ తోటి గెలిపించాలని ఈ గెలుపే రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి నాంది పలుకుతుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు ఎమ్మెల్సీ ఎన్నికల జనగామ నియోజకవర్గ ప్రబారి రాజలింగం గౌడ్,రాష్ట్ర నాయకులు ఆరుట్ల దశమంత రెడ్డి,సరికొండ విద్యాసాగర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి,ఉడుగుల రమేష్,శశిధర్ రెడ్డి,తోకల ఉమా రాణి,పెద్దోజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పొత్కపల్లి లో పోలీసులు మీ కోసం కమ్యూనిటీ అవగాహన..ఎస్ఐ దీకొండ రమేష్

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:**



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోత్కపల్లి గ్రామంలో ఎస్ఐ దీకొండ రమేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, సీసీ కెమెరాలు, సైబర్ క్రైమ్, షీ టీం, రాబోయే ఎలక్షన్స్ గురించి, డైల్ 100, బాల్య వివాహాలు గంజాయి మత్తు పదార్దాల నియంత్రణ త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ పై పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో, కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి,ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు, సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. దేశంలోనే సీసీ కెమెరాల ఏర్పాటు లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాలు నేరా నియంత్రణలో ఎంతో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి దొంగతనాలకు నేరాలకు పాల్పడే వారిని ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతంలో నేరాలు, దొంగతనాలు చేయడానికి నేరస్తులు భయపడుతున్నారని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో కీలకమైన కేసులు చేదించడం జరిగిందన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు.సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు,ఉపాద్యాయులు,స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడ వచ్చన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో గంజాయి లేదా మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించ బడుతోంది. ఇలాంటి సామాజిక సమస్యల్ని రూపుమాపడంలో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, నకిలీ విత్తనాలు రవాణా, ఐడి లిక్కర్ వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరినైనా గమనిస్తే, వెంటనే 100 నెంబర్ కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కలిసి ఇబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్ -02 అధికారుల పాత్ర కీలకం




ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది) గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి.స్టేజ్-02 రిటర్నింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్టేజ్ -02 అధికారులు కీలకంగా వ్యవహరించాలని ఈయనే కౌంటింగ్ చేసి ఫలితాలు ప్రకటించే అధికారిగా ఉంటారన్నారు.. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కౌంటింగ్ రోజు నిబద్ధతతో పని చేయాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించుకోవాలని,పోలింగ్ కేంద్రాలను పరిశీలించుకుని మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేదా లేకపోతే సంబంధిత ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో విధులు నిర్వహించే వారితో వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో ఉండి మరుసటి రోజు ఎన్నికల నిర్వహించుకుని వార్డ్ వైజ్ , కౌంటింగ్, సర్పంచ్ కౌంటింగ్ చేసి ఉపసర్పంచిని ఎన్నిక చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు, ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వార్డ్ మెంబర్స్, సర్పంచ్ ఎంపికలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా పక్కా ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి,సంబంధిత స్టేజ్-02అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల జాతరలో పార్కింగ్ నిర్వహణ పక్కా ప్రణాళికతో జరగాలి




ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పార్కింగ్ ప్రణాళికపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, దేవాదాయ, పోలీస్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతరలో పార్కింగ్ ఏర్పాట్ల ప్రణాళికపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా జాతర నిర్వహణ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మూడు రోజులు పార్కింగ్ నిర్వహణ పకడ్బందీగా జాతర చర్యలు చేపడుతున్నామన్నారు. జాతరలో సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి గ్రామపంచాయతీ ద్వారా. చర్యలు తీసుకుంటున్నామన్నారు . క్షేత్రస్థాయిలో ఏడుపాయల జాతర నిర్వహణ ప్రదేశాలను అధికారులు పరిశీలించుకుని లోటు పాట్లను సవరించుకొని , పగడ్బందీగా జాతర నిర్వహించాలన్నారు.అనంతరం వనదుర్గ అమ్మవారి జాతర నిర్వహణ వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఏడుపాయల టెంపుల్ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సంబంధిత పోలీస్, దేవాదాయ , పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని అన్ని గ్రామాలలో గులాబీ జెండా ఎగురవేయాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (ఫిబ్రవరి 14)హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి అధ్యక్షతన పరకాలలోని జిఎంఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ %ు% భూపాలపల్లి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షురాలు గండ జ్యోతి పాల్గొన్నారు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఈ రోజు ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యను అందించిన ఘనత మాది ఫుడుపాయిజాన్ తో విద్యార్థులు చనిపోయిన పట్టించుకొని ఘనత రేవంత్ రెడ్డిది కెసిఆర్ అసెంబ్లీ కి రారా అని పిలుస్తున్నావ్ మా కేటీఆర్, హరీష్ రావు లనే తట్టుకోలేక పోతున్నావ్ మరీ కేసీఆర్ అసెంబ్లీ లో అడుగుడితే నువ్వు కనుమరుగైపోతావ్ కష్టకాలంలో నా వెన్నంటి ఉన్న మీ అందరికీ అండగా ఉంటా, ప్రాధాన్యత కూడా మీకే ఉంటదని సభ ముఖమగా తెలియచేశారు పక్కనే ఉండి మోసం చేసి పోయిన వాళ్ళందరినీ వదిలిపెట్టే సమస్యే లేదు.బిఆర్ఎస్ జెండా పట్టుకుని కేసీఆర్ గారి నాయకత్వంలోనే పనిచేస్తాం,ప్రతి కార్యకర్త కష్టనష్టాలో అండగా ఉంటాం.అధికార దర్పంతో మన కార్యకర్తల పై అక్రమ కేసులు పెడితే ఉరుకునే సమస్యే లేదు. ఎంత దూరం అయిన వెళ్తాం,ప్రభుత్వాన్ని నిలదీస్తాం.ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిర్ణయించేది మీరే,గెలిపించే బాధ్యత కూడా మీదే ఈ ఎన్నికలు మీ సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ విధానంలో జరుగుతాయని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మరియు జానారెడ్డి తనయుడు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :హాలియా ఫిబ్రవరి:13 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణంలోని వజ్ర తేజ రైస్ క్లస్టర్ లో ప్రముఖ వ్యాపారవేత్త చిట్టిప్రోలు యాదగిరి యొక్క ద్వితీయ కుమారుడు హేమంత్-అనూష వివాహ వేదికకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ,మరియు జానారెడ్డి యొక్క తనయుడు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# దైవ భక్తిని చాటుకున్న ఇమ్మడి జితేందర్ రెడ్డి..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లిలో పెద్దమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన ఇమ్మడి జితేందర్ రెడ్డి రూ. 30 వేలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, నీల ఆంజనేయులు, నీల బాపిరాజు, బుర్రి నర్సింహులు, చొప్పరి కృష్ణ , నీల మధు, జక్కుల మల్లయ్య , నీల కుమార్ , గోనెల వంశీ, శ్రావణబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం ..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలంలోని ,చిన్న రామంచర్ల గ్రామానికి చెందిన వృద్ధుడు గంధమాల నర్సయ్య స్వగృహంలో మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ పిన్నింటి కావ్యశ్రీ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి,వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, మనో ధైర్యాన్ని నింపడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పిన్నింటి బాపు రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కళ్లెం రమేష్, ఎడమల రాంరెడ్డి, కాసాల కరుణాకర్, మంగళపల్లి శ్రీనివాస్, గ్రామ మహిళా అధ్యక్షురాలు గొల్లపల్లి ఊర్మిళ, లక్ష్మయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా అధ్యక్షుని కలిసిన మండల అధ్యక్షుడు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా కు బిజెపి పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులయిన సౌడ రమేష్ ని బచ్చన్నపేట మండల అధ్యక్షుడు చీమ్మల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అలాగే ఉమ్మడి వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలపై జరిగిన కార్యాశాల సమావేశంలో మండల తరపున హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కాక్కర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డ వివాహానికి కానుక ఇచ్చిన శివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన పేర్ని వెంకటయ్య లక్ష్మీ కూతురు సహస్ర( నాగమణి) రాము యాదవ ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా ఐదువేల రూపాయలు కోడూరుశివకుమార్ గౌడ్ అందించారు. ఆర్థిక సాయం అందించినందుగాను శివకుమార్ కు పేర్ని వెంకటయ్య కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కర్రె చంద్రయ్య, పారుపల్లి రాములు, మల్ల నాగయ్య పోతరాజు ప్రవీణ్ తాళ్ల వెంకటేశం పట్నం రాజయ్య పేర్ని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ కవితను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలంమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. జనగామ బిఆర్ఎస్ పార్టీకార్యాలయంలో కలిసి మండల రాజకీయాలపై చర్చించారు. ప్రతీ ఒక్కరు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మలారెడ్డి, తదితరులున్నారు